భర్తచేసిన దారుణ కృత్యాలకు భార్య ఏం శిక్ష విధించాలనుకుంది?

**జి.వెంకటి కథ**

# అంతిమతీర్పు

"యస్... మిలార్డ్! నేను ఈ హత్య చేశానని అంగీకరిస్తున్నాను..." అప్పటివరకు మౌనంగా... తలవంచుకొని కోర్టు హాలులో నేరస్థురాలిగా నిలబడిన శ్రావణి నెమ్మదిగా... తల పైకిఎత్తి కంపిస్తున్న కంఠంతో అంది.

"బట్... ఎందుకు? అనే ప్రశ్న ఈనాడు ఇక్కడ కూర్చుని ఉన్న ప్రతి ఒక్కరి హృదయంలో తలెత్తుతుంది. కలవరపెడుతుంది కూడా... నవీన్ నీ కన్న కొడుకు. ముక్కు పచ్చలారని పసి వాడు అయినప్పటికీ... క్రూరాతి క్రూరంగా మానవత్వాన్ని... మాతృత్వాన్ని కూడా మరచి ధారుణంగా కత్తితో చీల్చి చెండాడావు. ఎందుకు... స్త్రీ హృదయం అతి సుకుమారమైందని అంటారు. ఆకలితో గుక్కపెట్టి ఏడిస్తేనే... తల్లడిల్లే మనసు మాతృమూర్తిది. అలాంటిది నీ కన్న కొడుకునే చంపడానికి నీ మనస్సెలా అంగీకరించింది. అందుకు ప్రేరేపించిన బలీయమైన కారణం ఏమిటి...?" ఉద్రేకంగా ఒకటి తర్వాత మరొకటిగా ప్రశ్నల వర్షాన్ని కురిపించాడు ప్రాసిక్యూటర్.

కోర్టు హాలంతా నిశ్శబ్దంగా ఉంది. చిన్న సూది క్రిందపడినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం అలుముకుని ఉంది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారి మాటలు శూలాల్లాగా తిన్నగా హృదయంలోకి గుండెలను చీల్చుకొని చొరబడినంతగా బాధతో విలవిలలాడింది ఆమె మనసు.

ఒక్క క్షణం కళ్ళు మూసుకొని తనను



తాను నిగ్రహించుకుంది.

ఆ తర్వాత మెల్లగా ఆమె పెదవులు విచ్చుకున్నాయి.

"ప్రాసిక్యూటర్ గారు...! అందరు ఆడ వాళ్ళలాగే నేను నవ మాసాలు మోసి నా కొడుకునుకన్నాను. నవీన నా మొదట సంతానం. జీవితంలో మొదటిసారిగా మాతృత్వానికి పరిపక్వాన్నిచ్చి... నా జీవితాన్ని ధన్యపరిచాడు. నా ఆశాజ్యోతి.... నా పంచప్రాణాలు నా కొడుకు. వాడి బంగారు

భవిష్యత్తుకోసం ఎన్ని కష్ట నష్టాలకైనా ఎదురు నిలమడి మొండిగా బ్రతకాలమకున్నాను. కాని... నేను స్వయంగా ఈ పాపిష్టి చేతులతో నా కన్నను చంపుకున్నాను. ఏ తల్లి తన బిడ్డను పొట్టన పెట్టుకోడానికి సాహసించదు. ఒక వేళ అందుకు విరుద్ధంగా ఆమె సాహసించిందంటే... అందుకు బలమైన కారణం ఉంటుంది. ఆ కథ వింటే మీకు తెలుస్తుంది...'' అంటూ గతాన్ని కళ్ళముందుంచసాగింది శ్రావణి.

* * * * *

మహేశ్ తన భార్య శ్రావణిపై అమితమైన ప్రేమానురాగాలను కురిపిస్తూ... అనుక్షణం ఆమెను సంతోషపెట్టడానికి తాపత్రయపడేవాడు. అతనికున్న మంచి తనంతోపాటు ఒక దుర్గుణం కూడా ఉండేది.

అది.... తన దురదృష్టాన్ని... సభ్య సమాజాన్ని ప్రతి క్షణం నిందించేవాడు. అల్లాఉద్దీన్‌లాగా తనకు కూడా ఒక మాయాదీపం దొరికితే బాగుండుననుకునేవాడు. రాత్రికి రాత్రి... అందరు ఆశ్చర్యపోయేలా తనొక లక్షాధికారినై పోవాలని కలలు కనేవాడు.

డబ్బును సంపాదించాలన్న కోరిక అతడ్ని పిచ్చివాడిగా చేసింది. ఒక్కోసారి చాలా వింతగా ప్రవర్తించేవాడు.

అతనిలోని మార్పును.... ప్రవర్తనను చూసి శ్రావణి భయంతో నిలువెల్లా వణికిపోయేది.

''చూడండి...! మనది చిన్న సంసారం. మనకున్న దాంతో హాయిగా బ్రతుకుతున్నాము. నాకు మీరు తప్ప మరేమి వద్దండి. డబ్బును సంపాదించాలన్న కోరికతో కాని పనులు చేయకండి'' బతిమిలాడుతూ అంది శ్రావణి.

''నోరు విప్పి నాకు ఇది కావాలి... అది కావాలి, అని అడగకపోతేనేం...? నిన్ను కట్టుకున్నందుకు నీ అవసరాలు... కోర్కెలు తీర్చడం నా బాధ్యత కాదా...? నన్ను పెళ్ళి చేసుకున నీవేమి సుఖపడుతున్నావో తెలుసుకోలేని వాడ్ని కాదు. ఆ విషయం జ్ఞాపకం వచ్చినప్పుడల్లా నీనెంత బాధపడిపోతానో నీకేం తెలుసు?

ఉండడానికో స్వంత ఇల్లు... తిరగడానికి కారు... ధరించడానికి ఖరీదైన బట్టలు ఉండాలని కోరుకోవడంలో తప్పేమిలేదు. జీవితమంటే.... ఒకరికి లభించని సుఖం మనకు లభించినప్పుడే... నిజమైన జీవితం.

అద్దె కొంప, జీతం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూడడం... అప్పటిదాకా అప్పులతో గడపడం. వచ్చిన జీతం సగం అప్పులకు పోను మిగతాది ఇంటి సరుకులకే సరిపోదు. తిరిగి అప్పులవేటలో పడాలి. ఛీ... ఛీ... వెధవ బ్రతుకు. ఇదీ ఒక బ్రతుకేనంటావా...?'' చిరాకుగా అన్నాడు మహేశ్.

''అంతా మన... మన అదృష్టాన్నిబట్టి ఉంటుందండీ....'' ఉదాసీనంగా నవ్వుతూ'

మీరు గనుక శ్రద్ధతో కష్టపడి పనిచేస్తే ఒకానొక రోజున మీరుకూడా లక్షాధికారి కావచ్చు. శ్రమతో కూడా మన నుదుటి వ్రాతతో కొద్దిగానైనా మార్పు చేయొచ్చు'' అంది.

''కష్టమా...? హూ...! పెద్ద పెద్ద మేడల్లో నివసించే వారందరు కూడా కష్టపడి , సంపాదించి పైకి వచ్చారంటావా...? నో... కానేకాదు. అడ్డదారులు తొక్కి అక్రమంగా... అన్యాయంగా సంపాదించిన డబ్బుతోనే మేడలు, మిద్దెలు సంపాదించి పెద్ద మనుషులుగా చలామణి అవుతూ గౌరవాన్ని పొందుతున్నారు.

ఈ కాలంలో లంచం పోస్తేగాని.... రికమండేషన్ ఉంటేకాని ఉద్యోగం దొరకదు... పై ప్రమోషన్ రాదు. ఇదే ఈనాడు అనుసరించవలసిన అనువైన మార్గం. ఒక్క మెట్టును కష్టపడి అధిగమిస్తూ ఎందరు పైకొచ్చారంటావు? ఊహు... ఒక్క గంతులోనే పై మెట్టును చేరుకుంటున్నారు ఈ రోజుల్లో!


నేను ఆ సువర్ణావకాశం కోసమే ఎదురు చూస్తున్నాను. ఒకే దెబ్బతో నా మదుటి వ్రాత చెరిగిపోవాలి. నేను అనుకున్న లక్ష్యాన్ని పొందాలి. మనకు పుట్టబోయే పిల్లలు కారులో కూర్చోని హాయిగా స్కూలుకు వెళ్ళాలి. ఇంగ్లీషు మీడియంలో చదివించాలి. ఇదంతా తప్పక జరిగి తీరుతుంది. ఎస్...! తప్పక జరిగి తీరాలికూడా. కాని... ఎప్పుడు అని అడిగితే మాత్రం ఖచ్చితంగా చెప్పలేను...''

అప్పుడు అతని కళ్ళల్లో కనిపించే వింత కాంతులను చూసి నిలువెల్ల వణికిపోయేది శ్రావణి. అతని మాటల్లోని గూఢార్థాన్ని లోతుగా ఆలోచించేది. జరగబోయే అనర్థాన్ని విడమరచి అర్థమయ్యేలా ఎంతగా చెప్పినా అతడి చెవికి ఎక్కేదికాదు. పైపెచ్చు మరింతగా రెచ్చిపోయి పట్టుబట్టి తర్కానికి దిగేవాడు. చివరకు ఆమే మౌనం వహించాల్సి వచ్చేది.

* * * * *

ఒక్కొక్కరోజు భారంగా గడిచిపోతూనే ఉంది. కాలం ఎవరికోసం ఆగదు.

మహేశ్‌కొచ్చే జీతం పన్నెండొందలు. పెళ్ళి అవసరాల నిమిత్తం తను పనిచేస్తున్న



ఫ్యాక్టరీలోంచి కొంత అడ్వాన్సు తీసుకున్నాడు. దాని తాలుకు ప్రతి నెల రెండొందలు జీతంలోంచి మినహాయించుకొని మిగిలిన వెయ్యి చేతికి వచ్చేది. నాలుగొందలు ఇంటి అద్దెపోను మిగిలిన డబ్బుతో నెలంతా గడపాల్సి వచ్చేది. నెలాఖరు రోజుల్లో గత్యంతరం లేక అప్పు చేయాల్సి వచ్చేది. ఒక వేళ అప్పుడు ఎక్కడా లభించకపోయినట్లయితే..

కోపాన్ని తమాయించుకోలేక శ్రావణిపై విరుచుకుపడేవాడు.

ఒకవైపు ఇంటిని నడపాల్సిన బెంగ... మరోవైపు అతని నిష్ఠూరాలు, ప్రతిక్షణం డబ్బున్న వాళ్ళను చూసి తిట్టని తిట్లు తిడుతూ తన దురదృష్టంపై దేవుడ్ని దూషించేవాడు కోపంగా.

ఒక రోజు....

అన్నం ముద్దను కలిపి నోట్లోకి పెట్టుకోబోతూ... తృళ్ళిపడి ప్లేట్‌లోకి విసిరి.

''వ్వాట్...! నువ్వు ఉద్యోగం చేస్తావా? నేను బతికుండగానే? నేను చచ్చిన తర్వాత చేద్దువుగాని...'' కోపంతో అరిచాడు గట్టిగా.

''ఇందులో కోపగించుకోడానికి నేను ఏమన్నానని... ఈ కాలంలో ఆలుమగలు కలిసి ఉద్యోగాలు చేస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి...''

''ఇతరుల విషయం నాకు అనవసరం. నిన్ను ఉద్యోగం మాత్రం చేయనివ్వను. అంతే...! ఇంకా కొన్ని రోజులు ఓపికపట్టు. అప్పుడుచూడు... మనకు కావాల్సిన వస్తువులు మన దగ్గర ఉంటాయి. మన అవసరాలన్నీ తీరుతాయి. దేనికి విచారించవలసిన అవసరం ఉండదు'' అంటూ గబగబ తిని చేయి కడుక్కొని లేచాడు మహేశ్.

శ్రావణి ఏమి మాట్లాడక మౌనం వహించేది.

* * * * *

ఈ మధ్య ఎందుకో చాలా నీరసంగా ఉంటోంది శ్రావణికి.

మహేశ్ బలవంతం పెడితే హాస్పటల్‌కు వెళ్ళింది.

''తల్లివి కాబోతున్నావు. చాలా బలహీనంగా ఉన్నావు. ఈ మందులు క్రమం తప్పక వాడాలి'' అని లేడి డాక్టర్ చెప్పి మందుల చీటీ వ్రాసి ఇచ్చింది.

తొలిసారిగా తాను తల్లిని కాబోతున్నానన్న సంగతి తెలిసి తన్మయత్వంతో మునిగిపోయింది. ఏదో తెలియని వింత అనుభూతి కలగసాగింది.

ఇంటికి వచ్చాక మహేశ్‌కు విషయం చెప్పింది.

తను తండ్రి కాబోతున్నందుకు తెగ సంబరపడిపోయాడు. అంత సంతోషంగా అతను ఉండడం ఈ మధ్య ఆమె చూడలేదు.

''చూడు... అమ్మాయి పుడితే 'హరిత' అని పేరు పెడదాం. ఒకవేళ బాబు పుడితే 'నవీన్' పెడదాం. ''ఆనందంతో అప్పుడే పుట్టబోయే వాళ్ళ పేర్లను నిర్ణయించేశాడు మహేశ్.

* * * * *

ఆ రోజు శ్రావణి మగబిడ్డను ప్రసవించింది.

మహేశ్ సంతోషానికి అవధులే లేవు.

వచ్చేనెల జీతంలోంచి సగం అడ్వాన్సుగా తీసుకున్నాడు. వీధిలోని వారందరికి స్వీట్స్ పంచిపెట్టాడు.

అవసరమైన బట్టలు... ఆట బొమ్మలు కూడా తీసుకొని వచ్చాడు.

శ్రావణి... "ఏమండీ, మరీ ఇంతగా ఖర్చు పెడుతున్నారేమిటి...?" అని అడిగితే ...

"నీవేమి విచారించకు. నా కొడుకు చాలా అదృష్టవంతుడు. వీడి జననంవలన మనం శ్రీమంతులం అవుతాం తప్పక. మనవాడు పుట్టిన ఘడియ చాలా మంచిదని తోస్తుంది నాకు" అని ఇంకా ఏమేమో సమాధానాలు చెప్పేవాడు మహేశ్.

కాని... అతడూహించినట్లు ఏదీ జరగలేదు.

తాను ఊహించింది... అనుకున్నది. అనుకున్నట్లు జరిగితే ఇక భగవంతుడిని జ్ఞాపకంచేసే మనిషి ఉంటాడా...?

ఇక ఆ భగవంతుడితో పని ఏముంటుందని.... పుట్టిన బాబు పేరు నవీన్ అని నామకరణం చేశారు. నామకరణం అయిన కొద్దిరోజులకే అంతా తలక్రిందులైపోయిది. నవీన్ రాక వారికి అదృష్టాన్ని తెచ్చిపెట్టలేదు.

నిర్మించుకున్న అందాల స్వప్నాల సౌధాలు రెక్కలు విరిగిన పక్షిలా నేలకూలాయి.


అదృష్టం పరీక్షించసాగింది.... దురదృష్టం వెన్నంటసాగింది.

మహేశ్ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో అనుకోకుండా తోటి కార్మికుడితో గొడవైంది. విషయం చిన్నదే అయినా... చేతలవరకు వచ్చింది. ఫలితంగా అతని ఉద్యోగం ఊడింది.

నవీన్ పుట్టుకతో సిరిసంపదలు రావడం మాట అటుంచి... తినడానికి ఇంత తిండి దొరకడం గగనమైపోయింది. ఇంటి అద్దె రెండునెలలు బాకి పడింది.

ఏదైనా పని దొరుకుతుందేమోనన్న ఆశతో ఉదయమే ఇంట్లోంచి బయల్దేరి వెళ్ళేవాడు. కాని... వట్టి చేతులతో తిరిగి వచ్చేవాడు.

నిరాశా... నిస్పృహలతో అతని ముఖం చిన్నబోయేది.



## మతిమరుపు

భార్యతోసహా సిటీకి వచ్చిన పిసినారి పాపయ్య భార్యను ఓ మిఠాయి షాపుకు తీసుకెళ్ళి
"ఇంకో గులాబ్‌జామ్ తింటావేమిటే" అవి అడిగాడు.
"ఇంకొకటా! అసలు నేను ఒక్క గులాబ్ జాం కూడా తినందే!" ఆశ్చర్యపోతూ అంది భార్య.
"అబ్బ అంత మతిమరుపు అయితే ఎలాగోయ్. మన పెళ్ళయిన కొత్తలో సిటీకి వచ్చినప్పుడు ఇదే షాపులో గులాబ్‌జాం ఇప్పించలే...." కోపంగా అన్నాడు పాపయ్య.

—ఆర్. వేణుగోపాల్ (కేశవపల్లి)

ఒక రోజు కూర్చోని చాలా తీవ్రంగా ఆలోచించసాగాడు. నవీన్‌ను తన ఒడిలో కూర్చోబెట్టుకుని... అతని కెదురుగా నేలమీద చతికిలబడి ఉంది శ్రావణి.

"ఏదైనా ఉద్యోగం చేస్తానని అన్నావు గుర్తుందా...? అకస్మాత్తుగా అడిగాడు.

"అవును.. గుర్తుంది. మీరు చేయమంటే ఇప్పటికైనా ఆ ఉద్యోగం నాకు వస్తుంది..." అంది శ్రావణి.

అతనడిగిన ప్రశ్నకు ఆశ్చర్యంతోపాటు సంతోషం కూడా వేసింది. కాస్సేపు ఇద్దరి మధ్య మౌనం రాజ్యమేలింది.

"మీరు ఒప్పుకుంటే... నా స్నేహితురాలు వనజతో మాట్లాడుతాను. ఆమె పనిచేసే స్కూల్లో ఏదైనా టీచర్ జాబ్ దొరకవచ్చు." లేని ధైర్యాన్ని కూడబెట్టుకుని అంది.

"సరే... ప్రయత్నించు" చివరకు అంగీకరించాడు.

వెంటనే వనజను సంప్రదించింది శ్రావణి.

ఆమె పనిచేసే స్కూల్‌లోనే టీచరు ఉద్యోగం ఇప్పించింది శ్రావణికి.

అది మిడిల్ స్కూల్.

శ్రావణి... వాల్గవ తరగతినుంచి ఆరవ తరగతివరకు క్లాసులు అప్పచెప్పారు. విద్యార్థుల సంఖ్య గణనీయంగానే ఉంది.

ఈ టీచరు ఉద్యోగం దొరకడంవల్ల కొంత ఊరట కలిగింది కాని... అన్ని అవసరాలు తీరక నానా ఇబ్బంది పడాల్సి వచ్చేది. అయినా... ఏదో ఒకలా సర్దుకుపోవడం నేర్చుకున్నాడు మహేశ్. అదీ... గత్యంతరం లేకనే...!

కాలానికి కాళ్ళు వచ్చాయేమో...! తొందర తొందరగా రోజులు గడిచిపోసాగాయి.

అతి ప్రయత్నంమీద ఒక జనరల్ స్టోర్‌లో సేల్స్‌మెన్ ఉద్యోగం దొరికింది మహేశ్‌కు.

ఇప్పుడు ఇద్దరి జీతం వాళ్ళ అవసరాలకు సరిపోతుంది. అతనికి ఉద్యోగం దొరకాక ఆమెను ఉద్యోగం మానెయ్యమని అంటాడేమోనని భయపడింది శ్రావణి.

కాని... అలా అనలేదు. ఉద్యోగం చేయమని చెప్పాడు. చాలా సంతోషంగా రోజులు గడుస్తున్నాయి.

* * * * *

రోజులాగాక ఆ రోజు పెందలాడే నిద్రలేచాడు మహేశ్.

అది చాలా విచిత్ర మనిపించింది శ్రావణికి. మామూలుగానైతే ఎనిమిదింటికి గాని నిద్రలేవడతను.

"ఇవాలేంటి... ప్రొద్దున పూటే లేచారు...?" మదిలో తలెత్తిన ఆశ్చర్యాన్ని... ఉండబట్టలేక అడిగేసింది.

"మరేంలేదు. తొందరగానే మెల్కొచ్చిందివాళ. ఈ రోజు నీవు స్కూలుకు వెళ్ళకు. నేను కూడా షాప్‌కు వెళ్ళను. మీ అమ్మ వాళ్ళింటికి వెళ్ళక చాన్నాళ్ళయింది కదా...! ఇవాల్టి రోజంతా అక్కడకి వెళ్ళి గడిపి సాయంత్రం తిరిగి వద్దాం. ఏమంటావ్...?"

ఒక ఊళ్ళోనే ఉంటున్నా తన తల్లి దగ్గరికి ఎప్పుడో ఒకసారి వెళ్ళేది. అదీ... అతణ్ణి ఎంతో బతిమిలాడిన తర్వాత

అందుకు అంగీకరించేవాడు.

నవీన్ పుట్టినప్పుడు కూడా అక్కడికి వెళ్ళనివ్వలేదు. హాస్పటల్‌లో పురుడుపోయించి తిన్నగా తన ఇంటికే తీసుకొని వచ్చాడు శ్రావణిని.

ఇప్పుడు బాబుకు ఆరవనెల నడుస్తుంది.

చాలా రోజుల తర్వాత తన తల్లి దగ్గరికి వెళ్తున్నందుకు చాలా ఆనందించింది. వెంటనే లీవు లెటర్ వ్రాసి... ఆ వీధిలోనే ఉంటున్న తోటి టీచర్‌కు ఇచ్చివచ్చింది.

ఎనిమిది గంటలకల్లా తయారై బయల్దేరారు.

శ్రావణి తల్లి కూడా చాలా సంతోషించింది.

సాయంత్రంవరకు గడిపి ఇంటికి తిరిగి వచ్చారు. వచ్చేటప్పుడు మార్గమధ్యలో జన సంచారం చాలా పలచగా ఉంది. తమ వీధిలోకి ప్రవేశించగానే ఏదో తెలియని అనీజీ ఫీలయ్యింది శ్రావణి.

వీధిలో నివసించే తోటి ప్రజలు ముఖాలు కళావిహీనమై వాడిపోయి ఉండడం గమనించింది. ఆడవాళ్ళంతా తమతమ ముంగిళ్ళలో నిలబడి ఆత్రంగా రోడ్‌వైపుకు చూస్తున్నారు.

అక్కడక్కడా నలుగురైదుగురు మగాళ్ళు నిలబడి ఏదో విషయం గూర్చి సీరియస్‌గా మాట్లాడుకుంటున్నారు. విషయం ఏమిటో... ఆమెకు అర్థం కాలేదు. తమ ఇంటిని సమీపిస్తూనే... ప్రక్కపోర్షన్‌లో ఉంటున్నావిడ గుమ్మంలో నిలబడి ఉన్నది. ఆమెను అడిగింది.

"ఏమైంది...?"

"చాలా ఘోరం జరిగిపోయింది. మీ స్కూల్ గ్రౌండ్‌లో ఉగ్రవాదులు బాంబ్‌ను పెట్టారట... స్కూల్ ఇంట్రవెల్ సమయంలో ఆ బాంబు ప్రేలింది. ఆ ప్రేలుడులో అమాయకులైన చిన్న పిల్లలెందరో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. ఇంక ఎంతో మంది తీవ్రంగా గాయపడ్డారు" గుండెలమీ



## పెళ్ళిళ్ళపై ఆంక్షలు

మన దేశంలోలాగా దక్షిణ కొరియాలో పెళ్ళిళ్ళు జాం, జాం అంటూ భాజా భజంత్రీలతో చేసుకొనే అవకాశం లేదు. దక్షిణ కొరియా ప్రభుత్వం పెళ్ళిళ్ళకయ్యే ఖర్చులపై కొన్ని ఆంక్షలు విధించింది. పెళ్ళి కూతురు తరపు వారు పెళ్ళి కొడుక్కి ఒక జత చెప్పులు, ఒక జత బట్టలు, పడుకొనేందుకు పరుపు, ఇంతకు మించి ఏమి ఇచ్చినా, పుచ్చుకున్నా ఇచ్చినవారు, పుచ్చుకొన్నవారు దండనార్హులే.

—ఎస్.రమేశ్ చక్రవర్తి

ద చేతులుంచుకొని వణుకుతున్న కంఠంతో చెప్పింది.

ఆమె చెప్పింది విని అవాక్కయ్యారాలైంది శ్రావణి.

ఢక్... ఢక్...మని గుండెలు కొట్టుకుంటుండగా నోట్లోంచి ఒక్క మాటకూడా బయటకు రాలేదు.

ఒక్కసారిగా పెదవులు ఎండిపోయి నాలుక పిడచకట్టుకుపోయింది.

చిన్న పిల్లల ముఖాల్లోని అమాయకత్వం ఆమె కనుల ముందు కదలాడసాగింది.

వారు చేసిన చిలిపి చేష్టలు గుర్తుకురాసాగాయి.

అప్పటికే మహేశ్ ఇంటికి తాళాన్నితీసి లోపలికి ప్రవేశించాడు. ఎత్తుకున్న కొడుకుని చాపమీద కూర్చోబెట్టి లోపలి గదిలోకి వెళ్ళాడు.

లేని సత్తువ తెచ్చుకొని ఇంట్లోకి వచ్చింది శ్రావణి.

''ఏమండీ...! మీరు విన్నారా? ఉగ్రవాదులు మా స్కూల్లో బాంబు పెట్టారట... అది ప్రేలి చాలామంది పిల్లలు చనిపోయారట...'' భయంతో ఒక్కొక్క మాటను చెప్పింది.

''అలాగా...!'' అంటూ లోపలి గదిలోంచి వస్తూ అన్నాడు.

''నేను స్కూల్ దాకా వెళ్ళి వస్తానండి.. '' అంది.

''ఎందుకు? అక్కడికి వెళ్ళి నీవు ఏం చేస్తావని... ఈ పాటికి పోలీసులు వచ్చేవుంటారు. జనం కూడా బాగానే ఉండొచ్చు. అక్కడ లేనిపోని ఏవైనా గొడవలు జరగవచ్చు'' ఆమెను ఆపాలన్న ఉద్దేశ్యంతో అన్నాడు.

''నేను తప్పక వెళ్ళి తీరాలి. అది నా ధర్మం కూడా. నేనూ... ఆ స్కూల్‌లోని ఒక టీచర్నేగదండీ... వారి కొచ్చిన బాధల్ని పంచుకోవడం నా కర్తవ్యం'' అని మరేమి చెప్పకుండా వెనక్కు తిరిగి వడివడిగా స్కూల్‌వైపు నడక సాగించింది.

ఆమె స్కూలు ఆవరణలోకి ప్రవేశించగానే... కనిపించిన హృదయ విదారక దృశ్యాలను చూసి చలించిపోయింది. ఎక్కడబడితే... అక్కడ తెగిపడిన పిల్లల శరీరావయాలు రక్తం ఓడుతూ పడివున్నాయి.

నలువైపులనుంచి ఏడ్పులు... పెడబొబ్బలతో ఆ ప్రాంతమంతా అల్లకల్లోలంగా ఉంది.

అనుకోని... ఎవ్వరూ ఊహించని ఘోర దుర్ఘటన అది.

కాదు... కాదు?

మానవ రక్తాన్ని అతి ప్రేమతో జుర్రుకోడానికి రుచి మరిగిన చిరుత పులిలా.... ఉగ్రవాదుల... మతోన్మాదుల విచక్షణా రహితమైన కిరాతక చర్యకు ప్రతిఫలం...

ఆ చిన్నారుల ప్రాణాలు!

అదుపు తప్పుతున్న అడుగులతో... గుండె నిబ్బరంగావించుకొని గేటుదాటి లోపలికి ప్రవేశించింది శ్రావణి.

రక్తం కాలువలా నలువైపులా ప్రవహిస్తున్నది.

అతి శక్తివంతమైన బాంబు ప్రేలుడికి బాలబాలికల చిరులేత అవయవాలు చిన్నచిన్న ముక్కలుగా ఆ ప్రదేశమంతా చెల్లాచెదు

రుగా పడివున్నాయి.

ఒక గులాబి పూపొదవద్ద పడివున్న రెండు చిన్నారి చేతులను కళ్ళప్పగించి చూస్తూండిపోయింది.

పెన్సిలు పట్టుకొని తడబడుతూ... అక్షరాలను చిందరవందరగా వ్రాసే చిన్న చేతులు... ఉగ్రవాదుల రాక్షస కృత్యానికి బలై క్రూరాతి క్రూరంగా మానవ జాతి కళంకానికి ప్రతీకగా నిలిచాయి.

చలనంలేని శిలలా నిలబడింది.

ఈ ఘోరదుర్ఘటన గురించి విన్నవెంటనే ఆ స్కూలులో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తమ గుండెలను బాదుకుంటూ... ప్రకృతిని సైతం గడగడలాడించేలా రోదిస్తూ పరుగెత్తుకొస్తున్నారు.

సరిగ్గా ఆ బాంబు విరామం సమయంలో ప్రేలింది. అప్పుడు విద్యార్థులందరు మైదానంలో ఒకరినొకరు వెక్కిరించుకుంటూ.. గమ్మత్తుగా నవ్వుతూ విచ్చలవిడిగా ఆడుకొంటున్నారు.


ముందుగా వేసుకున్న ఒక పథకం ప్రకారమే ఆ బాంబు ఆ స్కూలు మైదానంలో ఏర్పాటుచేయబడి ఉంది.

"నా బిడ్డ... నా రవి కనిపించడంలేదు.. " బిడ్డకోసం వెతుకుతూ పిచ్చిదానిలా అరుస్తూ అటు ఇటు తిరుగుతోంది ఓ తల్లి.

మరోకవైపు ఇంకో తల్లి... తన అయిదు సంవత్సరాల ముద్దుబిడ్డ మృతదేహాన్ని ఒడిలో పెట్టుకొని ఉన్మాదిలా.... అమాయకంగా... అదమరచి నిద్రపోతున్నట్లున్న తన బిడ్డ ముఖాన్ని పదే పదే ముద్దాడసాగింది.

"చూడండి... ఇది నా ఒక్కగానొక్క కూతురు. ఎలా నిద్రపోతుందో చూడండి. అమ్మా... మంజరి. లేవమ్మా... బడికెళ్ళవా...?" అంటూ అక్కడి కొచ్చిన వారిని చూస్తూ... వెక్కివెక్కి ఏడుస్తూ చూపిస్తోంది.

ఆ దృశ్యాన్ని చూసిన శ్రావణి తట్టుకోలేకపోయింది. పాపం... ఆ తల్లిపిచ్చిదైపోయి



ఇష్టంవచ్చినట్లు మాట్లాడసాగింది.

శ్రావణి హృదయం మూగగా రోదించ సాగింది. ఇంకా కాస్సేపు అక్కడే ఉంటే... కళ్ళల్లోంచి కన్నీళ్ళకు బదులు ఒంట్లో ప్రవహిస్తున్న రక్తం బయటకు వచ్చేస్తుందే మో... అలాగే ఉంటే తన తల పగిలి వేయి ముక్కలవుతుందన్న భావన కలిగిందామెకు.

ఇక అక్కడ నిలబడి ఆ ఘోర దృశ్యాన్ని చూస్తే శక్తి... తట్టుకొనే హృదయ నిబ్బరం లేదని గ్రహించింది శ్రావణి.

వెనుక్కు తిరిగి ఎలాగోలా ఇంటిని చేరుకుంది. ఎన్నో మైళ్ళు నడిచి... నడిచి అలసిపోయిన దానిలా కాళ్ళు చచ్చుబడిపోతుం డగా గుమ్మంలో కూలబడింది.

మహేశ్ గదిలో అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు అసహనంగా.

నేలమీద పరచిన చాపమీద వాళ్ళ బాబు నవీన్ నిద్రపోతున్నాడు.

గుమ్మంలో అయిన అలికిడికి తన పచార్లను ఆపి గుమ్మంవైపు చూశాడు ఆదుర్దాగా.

గుమ్మంలో కూలబడిన శ్రావణి దగ్గరికి పరుగెత్తికెళ్ళి ఆమెను లేపి గదిలోకి తెచ్చి చాపమీద కూర్చోబెట్టాడు.

"అక్కడికి వెళ్ళొద్దని అంటే విన్నావా.. .? ఏం చేసి వచ్చావు? ప్రతిరోజు ఏదో ఒక చోట ఈ నగరంలో బాంబులు ప్రేలుతూ నే ఉంటాయి. వాటిని ఆపే శక్తి ఎవరికుంద ని...? బాంబు ప్రేలుదువల్ల జరిగిన అనర్థా లను చూస్తే ఏమొస్తుందని? ఆ ఘోర దృశ్యాన్ని నీ సున్నిత హృదయం తట్టుకోదని ముందే చెప్పాను. వింటేనా...?" చిరాగ్గాకో పడ్డాడు.

లోపలికి వెళ్ళి ఒక గ్లాసు మంచి నీళ్ళు తెచ్చి ఇచ్చాడు.

గ్లాసందుకుని గట... గట త్రాగేసింది.

వాస్తవానికి ఆమెకు.... ఆ సమయంలో మంచినీళ్ళు అవసరం ఎంతైనా ఉంది. గొంతులో ఏవో ఎముకలు అడ్డుతగిలినట్లు బాధ కలగసాగింది. పెదవులు తడి ఆరిపో యాయి.

మంచి నీళ్ళు గొంతుల పడగానే కొద్దిగా ఊరట చెందింది.

"చూశారా ఈ ఘోరం. ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మరెం తమందో గాయపడ్డారు. తల్లుల హృదయ విదారక రోదనలు... అరుపులు... చూసిన ఘోరకృత్యాన్ని తట్టుకోలేక పిచ్చివారయ్యా రు. ఈ కిరాతకత్వానికి పాల్పడిన దుర్మార్గుల కు... కడుపుకోతతో బిడ్డలను కోల్పోయిన తల్లుల హృదయాలను చీల్చుకొని బయటకు వచ్చిన శాపనార్థాలు ఆకిరాతకులను వదిలిపె ట్టవు. ఈ పాపం వారిని విడిచి పెట్టదు" అంటూ రెండు చేతుల్తో ముఖాన్ని దాచుకొ ని విలపించసాగింది.

అన్ని దినపత్రికల్లో ఈ దుర్ఘటన గురించి ముందు పేజీల్లో ప్రచురించి నానా హంగామా చేశాయి. ప్రభుత్వాన్ని దుయ్యబ ట్టాయి. రాజకీయ నాయకులు ఈ దుర్ఘట న సాకుగా తీసుకుని తమ కుటిల.... స్వార్థరాజకీయ లబ్ధికోసం ప్రభుత్వ వైఫల్యా న్ని... శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని... ఈ నిరంకుశ ప్రభుత్వ పాలనలో ప్రజల ప్రాణాలకు

విలువ లేకుండాపోయిందని... ఉగ్రవాదులను అరెస్టుచేయక, తీవ్రవాదాన్ని అణచక నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయిన ఈ అసమర్ధ ప్రభుత్వం తక్షణం గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రతిపక్షాలు కుట్రలు కుతంత్రాలు పన్నసాగాయి. అసువులు బాసిన వారికి తమ ప్రగాఢ సంతాపాలను విశేషంగా ప్రకటించారు. కల్లబొల్లి వాగ్దానాలను చేయసాగారు.

మంత్రులు ఈ దుర్ఘటంపై ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి అందుకు బాధ్యులైన టెర్రరిస్టులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆర్డర్లు జారీ అయ్యాయి.

రేడియోల్లో, టీవీల్లో ప్రముఖ నాయకుల ఉపన్యాసాల జోరు ఎక్కువైంది.

ఆ తర్వాత ఏముంది... అంతా మామూలే..!

క్రమక్రమంగా ఈ విషయం గురించి అందరూ మరచిపోయారు. అట్టహాసంగా ప్రగల్భాలు పలికిన రాజకీయ నాయకులు మౌనం వహించారు.

మానసికంగా చాలా దెబ్బతింది శ్రావణి.

స్కూలు మానేసింది ఆమె.

* * * * *

ఈ మధ్య మహేశ్ పెందలాడే ఇంటికి వచ్చి మరెక్కడి వెళ్ళేవాడు కాదు.

కొడుకుని కూడా చాలా ప్రేమగా చూసుకోసాగాడు.

"ఏమండి...!" ఒక రోజు రాత్రి పడుకొనబోయే ముందు అంది శ్రావణి.

"మన బాబు పెద్ద అయ్యాక వాడు చదివే బడిలోనే ఒక వేళ ఏదైనా బాంబు దుర్ఘటన జరిగితే...!" కళ్ళను పెద్దగా చేస్తూ భయంగా అడిగింది.

"నో...! అలా జరగడానికి వీల్లేదు" ఉన్మాదిలా అరిచాడు.

అతని ముఖం రక్తం లేనట్లుగా తెల్లగా పాలిపోయింది. హాయిగా ఆదమరచి నిద్రపోతున్న తన కొడుకుని తన దగ్గరకు లాక్కొని ప్రేమతో నుదురు చుంబిస్తూ...

"మన బాబును బడిలో చేర్పించవద్దు. ఇంటి దగ్గరే చదివిద్దాం" కృత నిశ్చయంతో



## తప్పు

గర్భవతి అయిన ప్రియురాలితో బాధగా ప్రియుడు
"రాణీ తెలియక ఏదో తప్పుచేసాను"
"అయితే పెళ్ళిచేసుకో!"
"సారీ! తెలిసీ తప్పు చేయలేను" అన్నాడా ప్రియుడు.

—నీలం బండారి (కొత్తగూడెం)

అన్నాడు.

''అదేలా...?'' ఆశ్చర్యంగా అంది.

''ధర్మ సందేహాలన్నీ వదులు. పడుకో... !'' అంటూ బెడ్‌పై వాలాడు మహేశ్.

కాలగర్భంలో ఒక సంవత్సరం గడిచిపోయింది.

బ్రతుకు భారంతో ముందుకు సాగుతూనే ఉంది.

ఒకరోజు చాలా తొందరగా ఇంటికి తిరిగి వచ్చాడు మహేశ్. అతని ముఖం సంతోషంతో వెలిగిపోతోంది. కళ్ళల్లో విచిత్రమైన మెరుపుల కాంతులు తళుక్కు తళుక్కున మెరుస్తున్నాయి.

ఇంట్లోకి అడుగుపెడుతూనే...

''చూశావా... నేను అప్పుడే చెప్పాను. బాబు పుట్టుక మనకు అదృష్టాన్ని తెచ్చి పెడుతుందని... తప్పక మనం ధనవంతులం అవుతామని... అనుకున్నది ఇన్నాళ్ళకు ఇప్పుడు నెరవేరింది. ఒక లాటరీ టిక్కెట్టు కొన్నాను. బంపర్ బహుమతి యాభై ఒక్క లక్షలు తగిలింది. అహ్హో.... హ్హో...!'' అంటూ నవ్వుతూ ఆనందంతో చెప్పాడు.

బాబును ఎత్తుకొని ముద్దాడుతూ... డాన్స్ చేయసాగాడు.

''నిజమా...?'' తన చెవులను తాను నమ్మలేక. విన్నది నిజమేనా... అని మళ్ళీ అడిగింది శ్రావణి.

అదేమాట మళ్ళీ చెప్పాడు ఘంటాపదంగా...

ఆమె కూడా చాలా సంతోషించింది.

బీడువారిన తమ జీవితంలోకి ఒక్కసారిగా అనుకోని విధంగా నవవసంతం అకస్మాత్తుగా ప్రవేశించింది.

ఇంకేం...! అంతా మారిపోయింది.

ఖరీదైన బంగ్లా... కారు... ఫ్రిజ్... కలర్ టీవీ, విసిఆర్, టెలిఫోను ఇంకా కావాల్సిన అల్ట్రామాడర్న్ ఫర్నీచర్ ఖరీదుచేశాడు. బంగ్లాను అందంగా తీర్చిదిద్దాడు.

ఇంకా కొడుకుకోసం ఆటబొమ్మలు... అనేకరకాలైన దుస్తులు తెచ్చిపెట్టాడు.

ఇప్పుడు శ్రావణివద్ద రెండు బీరువాల నిండా కట్టడానికి చీరలు... బ్లౌజులు... వివిధ రకాలైన డ్రస్సులు ఉన్నాయి.

బంగారు ఆభరణాలు ఎన్నో చేయించాడు.

అన్ని సౌకర్యాలు... సుఖం లభించినప్పటికి శ్రావణికి ఎక్కడో... ఏదో తెలియనిలోటు అనిపించసాగింది.

ఖరీదైన చీర ఒంటికి చుట్టుకుంటున్నప్పుడు... అనాలోచితంగానే చేతుల్లో కదలిక ఆగిపోయేది.

కనురెప్పలమాటున దాగిన సంతోషం... విషాదంతో బరువెక్కి వాడిన రెక్కలా వాలిపోయేది.

మెత్తగా ఉండే కుషన్ డబుల్‌బెడ్‌పై పడుకొంటే... నిద్ర పట్టేది కాదు. అసహనంగా అటు ఇటు పొర్లాడేది. కానీ, నిద్రమాత్రం అందనంత దూరం పారిపోయేది.

ఆమె అనుమానమో... లేక నిజమో... కాని... ఒక్కసారిగా అంత డబ్బు లభించడం వల్ల మహేశ్ పూర్తిగా మారిపోయాడు. ఇంతకుముందున్న పాత ఇంటివీధిలోవున్న చుట్టు ప్రక్కల వాళ్ళకు తనకొచ్చిన డబ్బు

గురించిగాని... కొత్తబంగ్లా గురించిగాని, తమ అడ్రసుగాని ఎవరికి తెలియనివ్వద్దని గట్టిగా హెచ్చరించాడు. కనీసం... ఆమె పుట్టింటి వాళ్ళకు సైతం తమ ఉనికి గురించి తెలివనివ్వవద్దని వారించాడంటే... అతడెంతగా మారిపోయాడో ఇట్టే గ్రహించొచ్చు.

చేస్తున్న ఉద్యోగం మానేసి ఏదైనా స్వంత వ్యాపారం చేద్దామని ప్లానులు వేయసాగాడు. ఏదైనా మంచి వ్యాపారం మొదలు పెట్టాక స్నేహితులకు, బంధువులకు గ్రాండ్‌గా పార్టీ ఇద్దామని శ్రావణితో అనేవాడు.

బంగ్లాలోంచి బయటకు వెళ్ళే అనుమతి కూడలేదు ఆమెకు.

ఎప్పుడైనా ఫోనురింగు అయితే... రిసీవర్‌ను ఎట్టి పరిస్థితుల్లోను ఎత్తవద్దని... మాట్లాడవద్దని కట్టడి చేశాడు.

వచ్చే ప్రతి ఫోన్‌కాల్ అతనే స్వయంగా రిసీవ్ చేసుకొనేవాడు.

ఫలానా టైంలో ఫోను వస్తుందని ముందుగా తెలిసిన వాడిలా... అక్కడే ఫోను దగ్గరే కూర్చుండి ఎదురుచూసేవాడు.

తెలిసిన వారికి తమ ఫోను నంబరు అసలు తెలియదు. ఆ కారణంగా వారెవరివద్దనుండి కూడా పోను వచ్చేదికాదు.

కాని... మహేశ్‌కు సంబంధించిన స్నేహితుల దగ్గరినుంచి మాత్రం ఫోను వచ్చేది అదీ... అతనే రిసీవ్ చేసుకొనేవాడు.

దాంతో వచ్చిన ఆ ఫోను ఎవరి దగ్గరినుంచో తెలుసుకొనే అవకాశం శ్రావణికి లభించేది కాదు.

ఏదైనా వ్యాపారం ప్రారంభించాలని అనేవాడే తప్ప బయటకు వెళ్ళక... అందుకు ప్రయత్నించక ఎక్కువ సమయం ఇంట్లోనే గడిపేవాడు.

ఈ విషయం గ్రహించిన శ్రావణి ఆశ్చర్యపోయేది ఎన్నోసార్లు అడుగుదామను కొని అందుకు సాహసించలేక మౌనంగా ఉండేది.

అప్పుడప్పుడు అర్ధరాత్రిపూట ఆమెకు



## పాపం... రచయిత

ఇండియాలో జన్మించి బ్రిటన్‌లో స్థిరపడిన ప్రముఖ రచయిత సల్మాన్‌రష్డీ వ్రాసిన ఓ పుస్తకం ప్రపంచవ్యాప్తంగా ఎంతో అలజడిని సృష్టించింది. అతడిని చంపివేస్తామంటూ ఇరాన్ ప్రకటించగానే రెండు సంవత్సరాల నుంచి రష్డీ ఎవరికీ తెలియని ప్రదేశంలో తల దాచుకున్నాడు. అయితే కిందటి నెలలో ధైర్యంచేసి తన సరికొత్త పుస్తకం మొదటి వంద ప్రతులమీద సంతకం పెట్టడానికి ఓ పుస్తకాల ముద్రణ కంపెనీకి వెళ్ళాడు! దాంతో చాలా దేశాలలో ఎంతో అలజడి బయలుదేరింది! ఇరవై నిమిషాలు ప్రజల మధ్యలో ఉన్న రష్డీ... మళ్ళీ కన్పించకుండా మాయమయ్యాడుట!

—జూపిటర్

మేలుకువ వస్తే... బెడ్ మీద మహేశ్ ఉండేవాడుకాదు. గాభరాతో లేచి వచ్చి చూస్తే డ్రాయింగ్ రూమ్‌లో కూర్చొని ఎవరితోను ఫోనులో మాట్లాడుతూ అగుపించేవాడు.

హూ... ఏమిటో ఈ విచిత్రం. అర్ధరాత్రిదాటిన తర్వాతనేగాని... అంతకు ముందు ఫోనులో మాట్లాడడానికి వారికి సమయం దొరకదా...? విస్తుపోతూ తిరిగి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి నిద్రకు ఉపక్రమించేది శ్రావణి.

* * * * *

"ట్రిణ్... ట్రిణ్..." మని ఫోను రింగయింది.

మహేశ్ గాఢ నిద్రలో ఉన్నాడు. కాని... శ్రావణి మేల్కొనేవుంది. అతడు లేస్తాడేమోనని కాస్సేపు ఎదురుచూసింది. అతడు లేవలేదు.

అతని నిద్రను పాడుచేయడం ఎందుకని తానే స్వయంగా లేచి వెళ్ళి రిసీవర్ ఎత్తి చెవికి ఆనించింది శ్రావణి.

"హల్లో! హల్లో మహేశ్... కంగ్రాచ్యులేషన్స్, చాలా తొందరలోనే ప్రత్యేక గుర్తింపును పొందావు. మంచి పేరు సంపాదించుకున్నావు. స్కూలులో బాంబు ప్రేలిన తర్వాత బస్‌స్టాండ్ సినిమాహాలు... రైల్వేస్టేషనులలో బాంబులను ఏర్పాటుచేసి ప్రేలుళ్ళను నిర్విఘ్నంగా నిర్వహించినందుకు నిన్ను ప్రశంసించక తప్పదు. ఇందుకు ప్రత్యేక బహుమానం రేపు అందుతుంది" ఒక గంభీర కంఠం చెవిన పడింది.

ఆవలి ప్రక్క మాటలను విన్న శ్రావణికి ముందు ఏమి అర్థంగాలేదు. అర్థమయ్యాక నిలువెల్ల వణికిపోయింది. శరీరమంతా చెమటలు పట్టి భయంతో కంపించిపోయింది

వణుకుతున్న చేతుల్తో రిసీవర్‌ను క్రెడిల్ చేసింది.

అప్పుడే జ్ఞాపకం వచ్చిందామెకు... ఆ రోజు సాయంత్రమే స్థానిక బస్‌స్టాండ్‌లో ఉగ్రవాదులు ఏర్పరచిన బాంబు ప్రేలుడిలో దాదాపు యాభైమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురు మరణించారు. అయిదు బస్సులు కాలి బూడిద అయ్యాయి

అడపాదడపా ఉగ్రవాదుల హింసాకాండలను వింటూనే ఉంది శ్రావణి.

తనకు అతి చేరువలోనే ఏదో బాంబు ప్రేలినట్లు... ఆ బాంబు తాకిడికి తన కొడుకు శరీరం ముక్కలు ముక్కలుగా తెగి గాల్లోకి ఎగిరి చెల్లాచెదురుగా పడినట్లు అనుభూతి కలిగిందామెకు.

అయితే... నగరంలోని బాంబు ప్రేలుళ్ళకు మహేశ్‌కు సంబంధం ఉందన్నమాట అలాగైతే . తమ స్కూలులో అతడే బాంబును ఉంచాడన్నమాట.

ఈ డబ్బు... కారు... బంగ్లా... ఇవన్నీ బడి పిల్లల ప్రాణాలను తీసి మరెంతో మందిని గాయపరిచినందుకు ప్రతిఫలంగా లభించిందేనా...?

ఈ ఆలోచన ఆమె మనసులో మెదలగానే గిర్రునతల తిరిగినట్లయింది. కడుపులో ఏదో వికారం ప్రేగుల్ని మెలిపెట్టి త్రిప్పసాగింది.

కాళ్ళ క్రింద భూమి పగిలి... అందులోకి కూరుకుపోతున్న అనుభూతి కలిగింది.

కదలనని మొరాయించినా కాళ్ళను బలవంతంగా ఈడ్చుకుంటూ వచ్చి బెడ్‌పై కూర్చుంది.

భారంతో తల బరువెక్కగా రెండు చేతుల్తో కణతలను నొక్కుకోసాగింది.

గడచిన సంఘటనలన్నీ ఒక్కొక్కటి ఆమె కనులముందు స్పష్టంగా ప్రత్యక్షమవసాగాయి.

తన స్కూల్‌లో బాంబు ప్రేలిన రోజున తనను బడికి వెళ్ళొద్దని వారించడం... డబ్బుపిచ్చి... కొడుకును అతిగారాబంగా చూడడం... బాబును స్కూలుకు పంపించక ఇంటివద్దనే ఉంచి ప్రైవేటుగా చదివిద్దామనడం... అకస్మాత్తుగా అంత డబ్బు లభించిన విషయం ఎవరికి తెలియనివ్వక రహస్యంగా ఉంచడం... అర్ధరాత్రి పూట ఫోను కాల్స్ రావడం... వచ్చిన ఫోను తనను రిసీవ్ చేసుకోవద్దని వారించడం...

రెండు చేతులతో ముఖాన్ని దాచుకొని మౌనంగా రోదించసాగింది.

తనకంటూ ఏమి మిగలనట్టు... అంతా పెనుతుఫానులో కొట్టుకుని పోయినట్లుగా అనిపించసాగింది.

ఏడుస్తూనే తలతిప్పి మహేశ్ వైపు చూసింది.

కన్నీటి నీటి పొరల మాటున ఆవల వైపు మహేశ్ ముఖం మసకగా కనిపించసాగింది. కళ్ళు మూసుకొని గాఢనిద్రలో ఉన్నాడు.

మూసుకున్న కండ్లు అకస్మాత్తుగా మెల్లిగా తెరుచుకోసాగాయి. పూర్తిగా తెరచుకున్న కళ్ళల్లో వికృతమైన ఏదో మెరుపు ఉంది. ఎరుపు రంగును దాల్చిన కళ్ళల్లోంచి నిప్పురవ్వల వర్షం కురియసాగింది.

ఆ తర్వాత అతని పెదవులు విచ్చుకొన్నాయి. ప్రక్క దవడలనుంచి రెండు పెద్దపెద్ద కోరలు తెల్లగా సూదుల్లా బయటకు పొడుచుకు వచ్చాయి.

ఆ వికృత రూపం మహేశ్‌ది కాదు.

తీరని కోరిక



ఏదో మానవ రూపంలో ఉద్భవించిన మానవులను భక్షించే రాక్షసుడిలా కనిపించసాగాడు.

విశాలంగా తెరచుకున్న ఆమె కనుల ముందు స్కూలు మైదానం ప్రత్యక్షమైంది. అందులో... అమాయకంగా ఉల్లాసంగా ఆడుతూ పాడుతూ ఉన్నారు ఆ స్కూలులో చదివే బాలబాలికలు.

అకస్మాత్తుగా మహేశ్ ఆ ప్రాంతానికి ఉప్పెనలా వచ్చి పడ్డాడు. చేతికి అందిన వారిని అందినట్టుగా పట్టుకొని తన పెద్దపెద్ద కోరపండ్లతో చీల్చి చెండాడుతూ వికృత విన్యాసం చేస్తూ... భయాందోళనలను సృష్టిస్తూ అల్లకల్లోలం చేయసాగాడు.

ఆమె ఒంట్లోని రక్తం ఒక్కసారిగా చల్లబడి గడ్డకట్టినట్లయింది.

రక్తం వెల్లువలా ఎటుచూస్తే అటు ప్రవహించసాగింది. గది నలువైపులా తన దృష్టిని సారించింది.

కొద్దిదూరంలో డ్రెస్సింగ్ టేబుల్ ఉండాలి. కాని... లేదు.

ఆ స్థానంలో రెండు చిన్నారి చేతులు తెగిపడి రక్తం కార్చుతున్నాయి.

బాబు ఊగే ఉయ్యాలలో తల తెగిపడిన ఒక బాలుడి శవం వికృతంగా పడివుంది.

"నా కొడుకు... నా కూతురు..." అంటూ అకస్మాత్తుగా ఎందరో తల్లులు గుండెలు పగిలేలా ఏడ్వసాగారు.

"అబద్ధం....! నాకున్నది ఒకే ఒక కొడుకు. ఆ భగవంతుడు నిర్దయుడుకాడు. నిస్సహాయురాలైన, ఒంటరిదైన ఒక విధవరాలినుంచి తనను పోషించే తన కొడుకును లాక్కుపోయే కసాయితనం ఆ భగవంతుడికి ఎక్కడినుంచి వచ్చింది. మీరంతా అబద్ధం చెప్తున్నారు..." ఒక తల్లి తన తలవెంట్రుకలను పీక్కుంటూ రోదించసాగింది.

కూర్చున్న బెడ్ మీద నుంచి ఎర్రటి... చిక్కటి రక్తం ప్రాణం వచ్చిన దానిలా మెల్లగా కదులుతూ ముందుకు రాసాగింది.

"నో...!" కళ్ళు మూసుకుంటూ గట్టిగా అరచింది శ్రావణి.

అకస్మాత్తుగా వినవచ్చిన అరుపునకు ఉలిక్కిపడి నిద్రలోంచి కూర్చున్నాడు మహేశ్.

నిద్రపోతున్న బాబు కూడా లేచి ఏడ్పులంగించాడు.

"ఏమైందీ...?" ఆశ్చర్యంగా తన భార్య వంక చూస్తూ అడిగాడు.

"అదిగో...! ఆ ఉయ్యాలలో తల తెగిన ఒక పిల్లాడి శవం ఉంది. అదిగో... రక్తం! దిండ్ల మీద రక్తం... వణుకుతున్న కంఠంతో భయభ్రాంతురాలై అంది శ్రావణి.

ఆమె మాటలను ఆశ్చర్యపోతూ గది అంతా పరీక్షించి చూశాడు. ఏ వింత కనిపించలేదు. ఏదైనా పీడకల వచ్చి ఉంటుందనుకొని, ఆమె భుజాల మీద చేతులువేసి అనునయించబోయాడు.

అతని చేతుల స్పర్శ ఆమెను తాకగానే.. పిచ్చిగా కేకలు పెట్టసాగింది.

"నన్ను ముట్టొద్దు... నీ చేతులు రక్తంతో తడిసిఉన్నాయి. నన్ను తాకద్దు... రక్తం.... రక్తం.. గదంతా రక్తంతో నిండివుంది..." అరుస్తూ... అరుస్తూ స్పృహ తప్పి నేలమీద పడిపోయింది శ్రావణి.

* * * * *

"నాకేమైందో... అప్పుడు నాకు తెలియదు లాయర్‌గారు. నా భర్త మంచి మంచి డాక్టర్లకు చూపించాడు. కానీ... ఏం లాభం లేకపోయింది. నా బాధ ఏమిటో... రోగం ఏమిటో తెలుసుకో లేకపోయారు. ఏవేవో మందులు వ్రాసి ఇచ్చారు. వాడుతున్నాను. రెండు మూడు రోజులవరకు మామూలుగానే ఉంటాను.

ఆ తర్వాత అకస్మాత్తుగా ఉన్మాదిలా మారిపోతాను. బాంబు ప్రేలుడిలో చనిపోయిన స్కూలు పిల్లల ఆత్మలు... బస్‌స్టాండ్‌లో ఉగ్రవాదుల బాంబుదాడికి మరణించిన వారి ఆత్మలు... ఆనందంగా సినిమా చూస్తూ అకస్మాత్తుగా ప్రేలిన బాంబుకు ప్రాణాలు పోగొట్టుకున్న వారి ఆత్మలు ప్రతీ క్షణం నా చుట్టు పరిభ్రమించ సాగాయి. నన్ను పీడించసాగాయి.

ఆ రోజునన్ను నేను నిగ్రహించుకోలేని ఉన్మాద స్థితిలో ఉన్నాను. అప్పుడు ఆ ఆత్మలు తమకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న ఉద్దేశ్యంతో నా శరీరాన్ని ఆవహించి ఉండొచ్చు.

నా కొడుకు మా భార్యభర్తలిద్దరి మధ్య పడుకొని ఉన్నాడు. వారిద్దరుకూడా గాఢనిద్రలో ఉన్నారు. నేను కన్నార్పకుండా బాబువైపు దీర్ఘంగా చూడసాగాను.


ఆ క్షణంలో నాలోని మాతృప్రేమ మటుమాయమైంది. పాషాణంలా కరుడుగట్టింది నా హృదయం. బాబు నవీన్ కేవలం మహేశ్ కొడుకుగా అగుపించసాగాడు. అతడి రక్తం అతని కొడుకులోను ఉంది. నాకేమీ కాదనిపించింది.

మస్తిష్కం మొద్దుబారుతుండగా... బెడ్‌పై నుంచి లేచి కిచన్ రూమ్‌లోకి వెళ్ళాను. పళ్ళను కోసే పదునైన స్టీలు కత్తిని పిడికిట బిగించి పట్టుకొని తిరిగి వచ్చాను.

అప్పుడు... ఆ క్షణమే నా భర్త మహేశ్‌ను కూడా అతి దారుణంగా పొడిచి చంపి ఉండేదాన్ని... కాని... అలా చేయలేదు ఎందుకో తెలుసా...?

అతన్ని హత్యచేసి అతి సామాన్య శిక్షను విధించదలచలేదు. అతడు చేసిన దారుణ కృత్యాలకు ఆ శిక్ష చాలదనిపించింది. నాక్కా

## టెలిగ్రాం



సుబ్బారావుకు ఓసారి టూర్ రద్దయిపోవడంతో ఇంటికి తిరిగి వచ్చేస్తున్నట్లు భార్యకు టెలిగ్రాం ఇచ్చి ఇల్లు చేరుకున్నాడు.

తీరా ఇంట్లోకి అడుగుపెట్టేసరికి పడగ్గదిలో భార్య మరో వ్యక్తి కౌగిట్లో కనిపించింది. వళ్లుమండి ఆ పక్కనే వున్న మామగారింటికెళ్లాడు.

"అమ్మాయి అలా చేయడానికేదో బలమైన కారణం ఉంటుందని అనుకుంటూనే ఉన్నాను అల్లుడూ! జరిగిందేమిటో తెలుసా. అమ్మాయికి నువ్విచ్చిన టెలిగ్రాం అందనేలేదట" అన్నాడు తేలిగ్గా ఆ మామగారు.

—ఆర్.మురళి (హిందూపురం)

వల్సింది... అతడు బ్రతికుంటూనే ప్రతి నిత్యం తానుచేసిన పాపాలకు చస్తూ... బ్రతుకుతూ మానసిక శిక్షను అనుభవించాలి

అమాయకంగా అసువులు వీడిన పిల్లల తల్లిదండ్రుల శాపనార్థాలు... పిల్లలులేని లోటు ప్రత్యక్షంగా అనుభవించాలి.

అభం శుభం తెలియని అమాయక పిల్లలను తన స్వార్థం కోసం బలి తీసుకోవడం తనకింత ద్రోహం తెచ్చిపెట్టిందో అతడు గ్రహించాలి.

ఆవేశంలో ఉన్న నాకు ఏమి అగుపించడం లేదు. విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయాను. నిద్రిస్తున్న నవీన్‌ను నా కొడుకుగా తలచలే దు. నా చుట్టూ పరిభ్రమిస్తున్న ఆత్మల ఘోష తప్పమరే మీ వినిపించడంలేదు.

అంతే...!

పిచ్చిపట్టిన దానిలా అరుస్తూ... పడుకొనివున్న నవీన్‌ను చేతిలోకి కత్తితో ఇష్టమొచ్చిన రీతిలో అతని శరీరాన్ని పొడవసాగాను.

ఈ గందరగోళానికి మహేశ్‌కు మెలుకువ వచ్చింది.

ఆ సరికే అతని కొడుకు ప్రాణాలు పోయాయి.

అంటూ తన వాస్తవ గాథను విడమరచి చెప్పి రొప్పుతూ... ఆవేశంతో నిలువెల్ల కంపించి పోసాగింది శ్రావణి.

కోర్టు హాలు నిశ్శబ్దంగా ఉంది. హాలులోని జనం స్తబ్దులై ఆమెవైపు ఆశ్చర్యంగా చూడసాగారు.

"అదృష్టం కొద్దీ మహేశ్‌కు ఒక్కడే కొడుకు పుట్టాడు. ఒకవేళ అయిదారుగురు పుట్టినా... వారిని కూడా నిస్సంకోచంగా చంపి ఆ శవాల మధ్య నిలబడి... ఇప్పుడు చెప్పు మహేశ్! డబ్బు సంపాదన గురించి ఎందరో అమాయకుల్ని పొట్టనపెట్టుకున్న నీ అమానుష చర్యరాక్షసులకు సైతం అసహ్యమేస్తుంది.

ఇప్పుడు తెలుస్తుందా... తన కొడుకు ప్రాణం పోతే నీ హృదయం ఎలా విలవిలలాడిపోతుందో... అలాగే ఇతర బిడ్డలను కోల్పోయిన ఇతర తల్లిదండ్రుల హృదయాలు తల్లడిల్లవా...? కరుడుగట్టి పాషాణంలా మారిన నీ హృదయానికి ఇప్పుడు బాధ అంటే ఏమిటో తెలిసి వచ్చిందా...?

అయినా ఇటువంటి కసాయివాళ్ళకు ప్రేమ... మమతానురాగాలు ఎలా తెలుస్తాయి. అమాయకంగా చిరునవ్వులు చిందించే చిన్న పిల్లల విలువ వీరికేం తెలుస్తుందని....?

దేశాన్ని అల్లకల్లోలం చేస్తూ... ఒకరి రాజకీయ లాభం కోసం డబ్బుకు అమ్ముడుపోయి మతోన్మాదులుగా మారి మారణహోమాన్ని సృష్టిస్తూ... ప్రజలలో భయాందోళలను కల్పిస్తూ మానవుల పచ్చి రక్తాన్ని తాగడానికి అలవాటుపడి తమకు కావాల్సిన డబ్బు... బంగారం... ఇంకా అనేక సుఖాలను సంపాదించాలమకొని ఉగ్రవాదులుగా మారి దేశానికి చీడ పురుగుల్లా తయారైన వాళ్ళను... మానవత్వాన్ని మరిచి మారణకాండను నిర్వహించే వాళ్ళను ప్రభుత్వం చట్టం వెతికి... వెతికి పట్టుకొని ఉరితీయండి... చట్టాన్ని ఉగ్రవాదాన్ని బలపరిచే... సహాయాన్ని అందించే స్వార్థపరుల్ని కఠినంగా శిక్షించండి.

నాకు మరణ శిక్షను విధించండి... ఇంకా బ్రతకాలన్న ఆశలేదు. చస్తాను. ఈ నా చర్యవల్ల మిగతా ప్రజలకేమైనా మేలు జరుగనీ... జరుగకపోనీ... కాని... రక్తానికి రక్తం బలిగా ఇచ్చి కొందరి ఆత్మలకైనా మనశ్శాంతిని కలిగించిన దాన్నవుతాను.

చివరగా... ఒక విన్నపం.

తమ స్వార్థంకోసం ప్రజలను మభ్యపెట్టి పెడత్రోవన పట్టించే రాజకీయ నాయకుల ను శిక్షించండి.

మతోన్మాదాన్ని రెచ్చగొట్టే నాయకులను నడిరోడ్డున కుక్కను కాల్చినట్టు కాల్చండి.

''దేశాన్ని రక్షించండి'' అంటూ కుప్పలా బోనులో కూలబడింది శ్రావణి. అప్పుడు ఆమె ప్రాణాలు కూడా అనంత విశ్వంలో కలిసిపోయాయి. *

